## క్లుప్తంగా

### కాంగ్రెస్ జనగామ టికెట్‌కు 'ఎర్రమల్ల' దరఖాస్తు



**జనగామ:** కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ కోసం మున్సిపల్ మాజీ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్ బుధవారం గాంధీ భవన్‌లో దరఖాస్తు చేశారు. నాయకులు మేడ శ్రీనివాస్, గాదెపాక రాంచందర్, చెంచారపు బుచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

**స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి ..**

**స్టేషన్‌ఘన్‌పూర్:** ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు టీపీసీసీ (వైద్య విభాగం) ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ, టీపీసీసీ కార్యదర్శి చేపూరి వినోద్ బుధవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు.

### బాధ్యతల స్వీకరణ



**తరిగొప్పుల:** మండల తహసీల్దార్‌గా నాగదివ్య బుధవారం బాధ్యతలు స్వీకరించా రు. హైదరాబాద్ సీఎల్ఆర్ కార్యాలయంలో విధులు నిర్వర్తించిన ఆమె బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా డీటీ బాశెట్టి హరిప్రసాద్, సీనియర్ అసిస్టెంట్, గిర్దావర్ రవీందర్ , సర్వేయర్ శ్రీనివాస్ పుష్ప గుచ్ఛం అందజేశారు.

### కుట్టు శిక్షణతో స్వయం ఉపాధి

**బచ్చన్నపేట:** కుట్టు శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి లభిస్తుందని బచ్చన్నపేట సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సిద్దిపేటకు చెందిన శిల్ప ఫౌండేషన్ అందించిన కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లను మహిళలకు ఆయన పంపిణీ చేశారు. శిక్షకులు కోడూరి లావణ్య, నాయకులు కైసర్, మహిళలు పాల్గొన్నారు.

### గుడి నిర్మాణానికి విరాళం

**దేవరుప్పుల:** మండలంలోని పెద్దమడూరులో నిర్మిస్తున్న విశ్వకర్మల ఇలవేల్పు వీరన్న గుడికి పంచాయతీరాజ్ శాఖమంత్రి దయాకర్‌రావు రూ.50 వేల విరాళాన్ని అందించారు. బుధవారం పర్వతగిరికి వెళ్లి ఆలయ ప్రారంభోత్సవానికి నిర్వాహకులు ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో రైతు బంధు కోఆర్డినేటర్ ఆకవరం పెద్దారెడ్డి, ఎంపీటీసీ పానుగంటి గిరి,విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షులు దిగోజు నరసింహచారీ,మండల నాయకులు నారెడ్డి సంజీవ రెడ్డి, యువజన నాయకులు ధిగోజు కిషోర్ కుమార్,కృష్ణ,నాయకులు కొండయ్య, మల్లయ్యగౌడ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

### పోచమ్మ బోనాలు

**చిల్పూరు:** మండలంలోని పల్లగుట్టలో బుధవారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో తరలివెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కేశోజు నిరంజన్ రాజమౌళి, వెంకట్రాజం, వెంకటేశ్వర్లు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థికసాయం

**పాలకుర్తి:** మండలంలోని ఈరవెన్నులో ఇటీవల కొంతం చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం మృతుడి కూతురితో కలిసి చదువుకున్న 2012–2013 బ్యాచ్ విద్యార్థులు 100 కిలోల బియ్యం, రూ.1,000 నగదును అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులను విద్యార్థులు పరామర్శించారు.

### కాంగ్రెస్‌ను గద్దె ఎక్కించడమే లక్ష్యం

**జనగామ రూరల్:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గద్దె ఎక్కించడమే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట క్రాంతి, మండల అధ్యక్షుడు నరేష్ అన్నారు. బుధవారం మండలంలోని గానుగుపహాడ్‌లో యూత్ నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్, శ్రీనివాస్, సర్వర్, విజయ్, మధు, శివ పాల్గొన్నారు.

### నేడు కాంగ్రెస్ పార్టీ మండల సమావేశం

**కొడకండ్ల:** మండల కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని గురువారం ఉదయం 10 గంటలకు మండలకేంద్రంలోని పద్మశాలీ మార్కండేయ భవనంలో నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ తెలిపారు. ఈ సమావేశానికి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ముఖ్య అతిథిగా హజరవుతున్నందున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు హజరు కావాలని ఆయన కోరారు.

### రేపు వరలక్ష్మి వ్రతాలు

**చిల్పూరు:** చిల్పూరుగుట్ట బుగులు వేంకటేశ్వర స్వామి ఆలయంలో రేపు (శుక్రవారం) సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న, చైర్మన పొట్లపల్లి శ్రీధర్‌రావు తెలిపారు. ఉదయం 10 గంటల వరకు మహిళలు, భక్తులు ఆలయానికి చేరుకోవాలని కోరారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి



నర్మెట: మాట్లాడుతున్న ఎంపీపీ గోవర్ధన్



రఘునాథపల్లి: సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

**నర్మెట:** మహిళలు ఆర్థికంగా ఎదిగి అన్నిరంగాలలో రాణించి సాధికారత సాధించాలని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ అన్నారు. ఉషశ్రీ మండల సమాఖ్య 15వ వార్షికోత్సవం సందర్భంగా ఎర్ర సుప్రియ అధ్యక్షతన స్త్రీ శక్తి భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన సర్వ సభ్యసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పావలావడ్డీ రుణాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు ముందడుగు వేయడం గర్వకారణమని, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అన్నిరంగాల వారికి చేయూత నిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షురాలు ఎర్ర సుప్రియ, జెడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, జెడ్పీ కోఆప్షన్ ఎండి గౌస్, ఎంపీడీఓ ఎండి ఖాజామొహీఉద్దీన్, తహసీల్దార్ మున్ననూరి వెంకన్న, ఐబీ ఏపీఎం మాదారపు రవి, సీసీలు కవిత, యాదగిరి, కనకరాజు, కుమారస్వామి, సోంలాల్, ప్రమోద్, సమాఖ్య కార్యదర్శి వడ్లూరి ప్రేమలత, కోశాధి కారి లక్కిరెడ్డి రాధిక, గ్రామైఖ్య సంఘాల అధ్యక్షులు, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

**మహిళా సంఘాలు ఆర్థికాభివృద్ధి సాధించాలి**

**రఘునాథపల్లి:** మహిళా సమాఖ్య సంఘాలు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎంపీపీ మేకల వరలక్ష్మి, డీపీఎంలు రాజేంద్రప్రసాద్, అనిల్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎం.లక్ష్మి అధ్యక్షతన జరిగిన నవభారతి మండల సమాఖ్య 14వ మహసభలో వారు మాట్లాడారు. సంఘాలు, సభ్యులు కేవలం పొదుపు, అప్పు చెల్లించడంతో పాటు సామాజికంగా అభివృద్ధి సాధించాలన్నారు. సంఘాలలోని సభ్యులు వారు తీసుకున్న రుణంతో జీవనోపాదులు పెంపొందించుకోవాలని, గ్రామైఖ్య సంఘాలు ఐకమత్యంతో ముందుకు సాగుతూ జిల్లాలో మోడల్‌గా నిలవాలని వారు సూచించారు. మహసభలో ఏడాది పాటు జరిగిన మండల సమాఖ్య ఆర్థిక ప్రగతిని స్వర్ణలత చదివి వివరించారు. అంతకు ముందు మండల సమాఖ్య ప్రగతి సావనీర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల సమాఖ్య, గ్రామైఖ్య సంఘాలను అభివృద్ధిలోకి తీసుకెళ్లిన ప్రతినిధులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. మహసభలో తహసీల్దార్ యుగేందర్, సర్పంచ్‌లు బొల్లపల్లి మంజుల, శంకరి అనిత, చంద్రకళ, ఏపీఎం సారయ్య, సీసీలు సంపత్, భాగ్యలక్ష్మి, ఉమాదేవి, రీనావతి, ఎల్లస్వామి, సరోజన, జంపయ్య, అకౌంటెంట్ శివారెడ్డి, మండల సమాఖ్య ప్రతినిదులు అరుణ, యశోద, రేణుక, వీఓఏలు, గ్రామాఖ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చంద్రయాన్-3 సక్సెస్‌తో ఊరూరా సంబురాలు



స్క్రీన్‌పై చంద్రయాన్-3 ల్యాండింగ్‌ను వీక్షిస్తున్న విద్యార్థులు



సంబురాల్లో యువకులు

**దేవరుప్పుల:** ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 ప్రాజెక్ట్‌లో భాగంగా చంద్రుడిపై విక్రమ్ ల్యాండ్ అయ్యే అద్భుత ఘట్టాలను మండల కేంద్రంతోపాటు మారుమూల పల్లెల్లో సైతం ఇంటింటా టీవీలు, సెల్‌ఫోన్‌ల్లో చూసి సంబురపడ్డారు. బుధవారం మండల కేంద్రంలోని బాలయేసు హైస్కూల్‌లో బ్రదర్ జేసురాజు ఏర్పాటు చేసిన ప్రత్యేక స్క్రీన్‌పై దృశ్యాలను చూసి ఉపాధ్యాయులు, విద్యార్థులు విజయోత్సవాన్ని పంచుకున్నారు. జాబిల్లిపై అన్వేషణ కోసం ఇస్రో జూలై 14వ తేదీన శ్రీహరికోటలోని షార్ నుండి ప్రతిష్టాత్మంగా చంద్రయాన్-3 ప్రయోగం చేపట్టగా బుధవారం సాయంత్రం 6.04 నిమిషాలకు చంద్రుడిపై అడుగుపెట్టిన అద్బుత ఘట్టాలను చూసి ముగ్దులయ్యారు.

**శ్రీకాంత్‌గౌడ్ యువసేన సంబురాలు**

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన చంద్రయాన్-3 విజయవంతమవడం చరిత్రలో భారతదేశానికి అత్యంత అద్భుత విజయమని బీఆర్ఎస్ యువజన జిల్లా నాయకుడు, యువ పారిశ్రామికవేత్త బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. పెద్దమడూరులో శ్రీకాంత్‌గౌడ్ యువసేన ఆధ్వర్యంలో చంద్రయాన్ విజయోత్సవం జరిపి ఇస్రో శాస్త్రజ్ఞులకు కృతజ్ఞతలు తెలిపారు. యువసేన సభ్యులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు ఉన్నారు.

### చంద్రుడిపై అడుగు అద్భుత విజయం



మంత్రి ఎర్రబెల్లి

**పాలకుర్తి:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) చేపట్టిన చంద్రయాన్-3 విజయవంతం కావడం అద్భుత విజయమని రాష్ట్ర మంత్రి దయాకర్‌రావు అన్నారు. బుధవారం సాయంత్రం 6.04 గంటలకు ల్యాండర్ విక్రమ్ చంద్రుడి దక్షిణ ధృవంపై సాఫ్ట్ ల్యాండ్ అయింది. దీంతో ఘనత సాధించిన తొలి దేశంగా భారత్ నిలిచిందని మంత్రి అన్నారు. శాస్త్రవేత్తలకు దయాకర్‌రావు అభినందనలు తెలిపారు.

## ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికే టికెట్ ఇవ్వాలి



జనగామ: బీఆర్‌ఎస్ నాయకుల బైక్ ర్యాలీ



బచ్చన్నపేట: నినాదాలు చేస్తున్న నాయకులు

**జనగామ/బచ్చన్నపేట:** జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి మూడోసారి టికెట్ ఇవ్వాలని కోరుతూ బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి బచ్చన్నపేట మండలం కొడవటూరు సిద్దుల గుట్ట పుణ్య క్షేత్రం వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. యాదగిరిరెడ్డికి టికెట్ ఇవ్వాలని నినాదాలు చేశారు. ఆలయ సన్నిధిలో కొబ్బరికాయలు కొట్టి, ముత్తిరెడ్డికే టికెట్ వచ్చేలా ఆశీర్వదించాలని సిద్దేశ్వరున్ని వేడుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఉద్యమ కాలం నుంచి రెండేళ్ల ఎమ్మెల్యే పదవి వరకు ముత్తిరెడ్డి స్థానికంగా ఉంటూ ఈప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశాడన్నారు. రాష్ట్రం లో మొట్టమొదటి సారిగా గోదావరి జాలాలను జనగామకు తీసుకువచ్చిన ఘ నత ముత్తిరెడ్డిదే అన్నారు. మున్సిపల్‌తో పాటు 8 మండలాల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే ఏకైక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ ముత్తిరెడ్డికి టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. నాయకులు మల్లిగారి రాజు, మామిడాల రాజు, కర్రె శ్రీనివాస్, ఉల్లెంగుల సందీప్, వంగ ప్రణీత్‌రెడ్డి, ఉడుగుల నర్సింహులు, మిద్దెపాక లెనిన్, కృష్ణ, మంగ రామకృష్ణ, తిప్పారపు విజయ్, దావర రాజు తదితరులు ఉన్నారు.

## 'బీఆర్ఎస్ విస్తరణకు అందరికీ ఆహ్వానం'



**దేవరుప్పుల :** ప్రాంతీయ పార్టీ నుంచి దేశ రాజకీయాల్లో భాగస్వామ్యం అయ్యేందుకు ఆవిర్భవించిన బీఆర్ఎస్ విస్తరణ కోసం అన్ని వర్గాల ప్రజలు పార్టీలో చేరేందుకు ఆహ్వానిస్తున్నట్టు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా పర్వతగిరిలో మంత్రి నివాసంలో సింగరాజుపల్లికి చెందిన కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు కత్తుల సోమిరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, ఆకుల పృథ్వీ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కత్తుల సోమిరెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం రైతులకు చేస్తున్న సంక్షేమ పథకాలు, మన ప్రాంత సమగ్రాభివృద్ధి కోసం మంత్రి దయాకర్‌రావు తోడ్పాటును చూసి బీఆర్ఏస్‌లో చేరుతున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో బీఆర్ఏస్ మండల సమన్వయకర్తలు పల్ల సుందర్‌రామిరెడ్డి, బస్వ మల్లేషమ్, పీఏసిఎస్ చైర్మన్ రమేష్‌రెడ్డి, సర్పంచ్ గోపాల్ దాసుమల్లేష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు నర్సింహ్ములు, యాదగిరి, ఎల్లప్ప, యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డం రాజు పాల్గొన్నారు.

## ఇంటింటా వల్మిడి దేవతామూర్తుల రథయాత్ర



రథయాత్రలో భక్తులు

**దేవరుప్పుల:** పాలకుర్తి మండలం వల్మిడిలో సీతారామస్వామి ఆలయ ప్రతిష్ఠ కోసం సీఎం కేసీఆర్ రానున్నందున మండల కేంద్రంలో పాలక మండలి ఆధ్వర్యంలో రథయాత్రతో ఆహ్వానం పలికారు. బుధవారం మండల కేంద్రంలోని బ్రమరాంభ మల్లికార్జున స్వామి ఆలయం వద్ద పూజారి పెద్దాపురం వెంకటేశ్వరశర్మ ప్రత్యేక పూజలు చేసిన అనంతరం దేవరుప్పుల పురవీధులు, బస్‌స్టేజీ కాలనీ, కొత్తవాడలో ఇంటింటా మహిళలు బొట్టు పెట్టగా కోలాటం మధ్య నిర్వాహకులు ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రమాదేవి, రైతు బంధు మండల కోఆర్డినేటర్ నర్సింహ్మారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, పాలకుర్తి దేవస్థాన డైరెక్టర్ తీగల సత్తయ్య, వృక్కోధర్‌రెడి, రామ్‌సింగ్, అశోక్‌రెడ్డి, జోగు సోమనర్సయ్య, చిలుపురం సోమయ్య, వెంకటేశ్వర్లు, మల్లేష్, వెంకటయ్య, యాదవరెడ్డి,చంద మండల సమాఖ్య అధ్యక్షురాల ఉమ పాల్గొన్నారు.

## విజయవంతం చేయండి

**జనగామ రూరల్/నర్మెట:** హైదరాబాద్‌లో నిర్వహించనున్న విశ్వరూప మహాసభను విజయవంతం చేసి మాదిగల సత్తా నిరూపించాలని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ జిల్లా ఇన్‌చార్జ్ మడిపల్లి శ్యాం పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఓంసాయి గార్డెన్‌లో నిర్మాల భాస్కర్ అధ్యక్షతన, నర్మెట మండల కేంద్రంలో గువ్వల రవి అధ్యక్షతన వినాయక గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజకీయ పార్టీలు మాదిగలను కేవలం ఓటు బ్యాంక్‌గానే చూస్తూ వర్గీకరణ విషయంలో మొండి చేయి చూపిస్తూ మోసం చేస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కో ఇన్‌చార్జ్ బుంజూరు విజయ్, జిల్లా నాయకులు, రాజశేఖర్, శాంసన్, రవి, రాము, ఎల్లయ్య ,శ్రీనివాస్, బాలరాజు, పరశురాములు ఉన్నారు.

# 'వామపక్షాలను మరిచిన సీఎం'



మాట్లాడుతున్న అబ్బాస్

**బచ్చన్నపేట:** మునుగోడు ఉప ఎన్నికల్లో వామపక్షాలతో పొత్తు పెట్టుకొని గెలిచిన సీఎం కేసీఆర్‌కు అసెంబ్లీ ఎన్నికలు వచ్చే వరకు వామ పక్ష పార్టీలు గుర్తుకు రాలేదా అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అబ్బాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్‌లో జనగామ జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జనగామ జిల్లాలోని బచ్చన్నపేట మండలంలో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, జిల్లా నాయకులు సింగార రమేష్, ఇర్రి అహల్య, రాపర్తి సోమయ్య, గోపీ, బెల్లంకొండ వెంకటేష్ పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత పాటించాలి



రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

**బచ్చన్నపేట:** ప్రభుత్వ పాఠశాలల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని గంగాపూర్ ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించారు. అలాగే విద్యార్థుల హాజరు శాతం రికార్డులను చూశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని వంటశాలను శుభ్రంగా ఉంచాలన్నారు. అలాగే గ్రామంలో పల్లె ప్రగతి పనులను పరిశీలించి చెత్తను జీపీ ట్రాక్టర్ల ద్వారా తీసుకొచ్చి డంపింగ్ యార్డుల్లో వేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, టీచర్లు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి తోడ్పాటు



**దేవరుప్పుల:** మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వంతోపాటు తమ ట్రస్టు తోడ్పాటు అందిస్తుందని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని కోలుకొండలో ట్రస్టు ఆధ్వర్యంలో మూడో విడత ఉచిత కుట్టుశిక్షణపూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు, చీరెలను పంపిణీ చేశారు. కల్పన, సర్పంచ్ రవి, పద్మ పాల్గొన్నారు.

## విద్యారంగంపై శ్రద్ధ చూపాలి

**జనగామ రూరల్:** సీఎం కేసీఆర్‌కు టికెట్ల పంపకాలపై ఉన్న శ్రద్ధ విద్యారంగంపై లేదని ఏబీవీపీ ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ చింతకింది సంతోష్ విమర్శించారు. బుధవారం పట్టణంలో ఏబీవీపీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏళ్ల తరబడి విద్యారంగంలో సమస్యలు పేరుకపోయి ఉన్నా ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వ పాఠశాల్లో అరకొర వసతులతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. హృతిక్ సాయి, వంశీ, ఉదయ్, నితిష్ పాల్గొన్నారు.

## గిరిజనులకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి



రాస్తారోకో చేస్తున్న నాయకులు

**కొడకండ్ల:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎస్టీ వర్గీకరణ చేస్తామని గిరిజనుల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గిరిజనులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని మార్కెట్ చైర్మన్ పేరం రాము, ఎంపీపీ జ్యోతి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సింధె రామోజీ డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం బీఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు మంగ్యానాయక్ ఆధ్వర్యంలో గిర్నితండా వద్ద జనగామ –సూర్యాపేట రహదారిపై రాస్తారోకో నిర్వహించి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అభిమన్‌గాంధీనాయక్, సోమరాములు, రాజ్‌కుమార్, మహేష్‌నాయక్, రాములు, రాగ్యా, సతీష్‌గౌడ్, వెంకన్న, నరేష్ పాల్గొన్నారు.

# పెరిక భవనానికి నిధులు మంజూరు



ప్రొసీడింగ్ కాపీని అందజేస్తున్న మార్కెట్ చైర్మన్

**కొడకండ్ల:** మండలకేంద్రంలో పెరిక కులస్తుల ఆత్మ గౌరవ భవన నిర్మాణానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నిధులు మంజూరు చేసినట్లు మార్కెట్ చైర్మన్ పేరం రాము తెలిపారు. బుధవారం మార్కెట్ కార్యాలయంలో నిధుల మంజూరుకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను కుల సంఘ నాయకులకు ఆయన అందజేశారు. ఆత్మగౌరవ భవన నిర్మాణానికి గాను మొదటి విడతగా రూ.5 లక్షలు మంత్రి మంజూరు చేశారని చైర్మన్ తెలిపారు. పెరిక సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కృష్ణ, శివరాములు, సోమయ్య పాల్గొన్నారు.

## 'సీఎం కేసీఆర్‌కు గుణపాఠం చెప్పాలి '



మాట్లాడుతున్న ఎంఆర్ పాటిల్

**స్టేషన్‌ఘన్‌పూర్:** దళితులను దగా చేసిన సీఎం కేసీఆర్‌కు రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కర్ణాటక రాష్ట్ర కుంద్గోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంఆర్ పాటిల్ అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో నేడు నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించనున్న ఎస్సీ సమ్మేళన్ కార్యక్రమానికి సంబంధించి బుధవారం మండలంలోని శివునిపల్లిలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో దళిత సీఎం, దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్‌బెడ్రూం ఇళ్లు తదితర హామీలన్నీ అటకెక్కాయన్నారు. నేడు నిర్వహించనున్న ఎస్సీ సమ్మేళన్‌కు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి హాజరవుతున్నారన్నారు. నియోజకవర్గంలోని బూత్‌స్థాయి అధ్యక్షులు, ఎస్సీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు దశమంత్‌రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ గుండె విజయరామారావు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు వెంకటేష్, అసెంబ్లీ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కడియం శ్రీహరికి ఘన స్వాగతం



లింగాలఘణపురం: నెల్లుట్ల బైపాస్ వద్ద శ్రీహరికి స్వాగతం పలుకుతున్న నాయకులు



చిల్పూరు: చిన్నపెండ్యాల వద్ద జెండా ఊపుతున్న సర్పంచ్ లింగారెడ్డి



జఫర్‌గఢ్: నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

**లింగాలఘణపురం:** హైదరాబాద్–వరంగల్ జాతీయ రహదారి నెల్లుట్ల బైపాస్ వద్ద స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరికి ఆ పార్టీ శ్రేణులు భారీ స్వాగతం పలికారు. సీఎం కేసీఆర్ కడియం శ్రీహరికి టికెట్ కేటాయించిన అనంతరం మొదటిసారి నియోజకవర్గ కేంద్రానికి వెళ్తుండగా లింగాలఘణపురం మండలం నెల్లుట్ల బైపాస్ వద్ద నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు భారీ సంఖ్యలో హాజరై స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డిలతో కలిసి వాహనంపై ర్యాలీ నిర్వహిస్తుండగా.. పూల వర్షం కురిపించి జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు చిట్ల భూపాల్‌రెడ్డి, దుంబాల భాస్కర్‌రెడ్డి, వంగ నాగరాజు, పోకల శంకరయ్య, శ్రీనివాసురెడ్డి, విజయ్‌భాస్కర్, సర్పంచ్‌లు చిట్ల స్వరూపరాణి, దూసరి గణపతి, శ్రీపాల్‌రెడ్డి, శ్రీధర్, ఎంపీటీసీలు సిద్దు, రాజిరెడ్డి, కృష్ణవేణి, మార్కెట్ డైరెక్టర్ అంజనేయులు, నాయకులు నాగేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**స్వాగతం పలికేందుకు తరలిన నాయకులు**

**రఘునాథపల్లి:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఖరారై హైదరాబాద్ నుంచి వచ్చిన కడియం శ్రీహరికి బీఆర్ఎస్ శ్రేణులు స్వాగతం పలికేందుకు తరలి వెళ్లారు. మాజీ జెడ్పీటీసీ మారుజోడు రాంబాబు నేతృత్వంలో ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పలు గ్రామాల నుంచి ద్విచక్రవాహనాల్లో నెల్లుట్ల బైపాస్ వద్దకు చేరుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు మల్క పురం లక్ష్మయ్య, గౌరిగ రవి, తూముకుంట్ల సురేందర్‌రెడ్డి, గుడి రాంరెడ్డి, వెంకట్‌నాయక్, ప్రకాష్‌రెడ్డి, నాగేశ్వర్, కిరణ్, శ్రీనివాస్, నర్సింహ పాల్గొన్నారు.

**జఫర్‌గఢ్:** స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పేరు ఖరారై తొలిసారిగా నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా ఆయనకు స్వాగతం పలికేందుకు మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పలు వాహనాల్లో అధిక సంఖ్యలో తరలివెళ్లారు. నాయకులు అన్నం బ్రహ్మరెడ్డి, తీగల కర్ణాకర్‌రావు, బానోత్ రాజేష్‌నాయక్ ఉన్నారు.

**చిల్పూరు:** మండలం నుంచి కడియం శ్రీహరికి స్వాగతం పలికేందుకు భారీ స్థాయిలో కార్యకర్తలు, నాయకులు ద్విచక్రవాహనాలపై తరలివెళ్లారు. చిన్నపెండ్యాల వద్ద సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఇల్లందుల విజయ్, జక్కుల రాజయ్య, యాకూబ్, మచ్చ రమేష్, సర్పంచ్‌లు లొడెం రజిత రవీందర్ ఉన్నారు.

## ట్రాక్టర్ ట్యాంకర్ బోల్తా..

**చిల్పూరు:** మండలంలోని మల్కాపూర్ గ్రామ పంచాయతీకి చెందిన ట్రాక్టర్ వాటర్ ట్యాంకర్ బుధవారం రాత్రి బోల్తాపడగా డ్రైవర్, సహాయకుడు తృటిలో తప్పించుకున్నారు. వివరాలు.. గత మూడు రోజుల నుంచి ఎండలు తీవ్రంగా ఉండడంతో ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం పంచాయతీకి చెందిన ట్రాక్టర్ వాటర్ ట్యాంకర్‌తో నీరు పోస్తున్నారు. రోజు మాదిరిగానే సాయంత్రం మబ్బుగుట్టవద్ద నుంచి ట్యాంక్‌లో నీటిని నింపుకుని వస్తుండగా ఒక్కసారిగా బొల్తాపడింది. దీంతో డ్రైవర్‌గా పనిచేస్తున్న లింగారెడ్డి, సహాయకుడు కుమార్ తృటిలో తప్పించుకోవడంతో ప్రాణాపాయం తప్పింది. కాగా, డ్రైవర్ లింగారెడ్డికి మామూలుగా గాయాలయ్యాయి. విషయం తెలియగానే సర్పంచ్ కొంగరి రవి, ఉప సర్పంచ్ వంశి, పంచాయతీ కార్యదర్శి పన్నీరు మధుసూదన్‌లు ఎంపీడీఓ వేణు గోపాల్‌రెడ్డి, ఎంపీఓ మధుసూదన్‌కు సమాచారం అందించి సంఘటనా స్థలానికి వెళ్లి గాయపడ్డ లింగారెడ్డికి వైద్య పరీక్షలు చేయించారు.